క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న మోహన్

కల్లూరురూరల్: కల్లూరు మండలంలోని హను మతండా గ్రామంలో నిర్మించనున్న శ్రీ అభయాంజేయస్వామి ఆలయానికి మాజీ సర్పంచ్ ధరావత్ మోహన్‌నాయక్ రూ.1,00,116 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆయనకు నగదు అందచేయగా... గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి స్థానిక గుడిపాడురోడ్డుకు చెందిన పులగం మాధవరెడ్డి, విజయలక్ష్మి దంపతులు మంగళవారం రూ.25,116లు వితరణగా అందించారు. ఆలయ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌లో పడిన విద్యార్థికి గాయాలు

సత్తుపల్లిటౌన్: తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడడంతో ఓ విద్యార్థికి గాయాలయ్యాయి. సత్తుపల్లిలో అటవీశాఖ కార్యాలయం ఎదుట ఫుట్‌పాత్ కింద ఉన్న మ్యాన్‌హోల్‌పై మూత లేకపోవడంతో మంగళవారం సైకిల్‌పై వెళ్తున్న వెలగల సాయి ఆదర్శ్ ప్రమాదవశాత్తు అందులో పడ్డాడు. ఆయనకు తీవ్రగాయాలు కాగా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులపైకి దూసుకొచ్చిన వాహనం

వేంసూరు: ప్రమాదాలకు గురైన లారీలను తరలించే వాహనం వేంసూరు జెడ్పీహెచ్‌ఎస్ వద్ద విద్యార్థుల వైపు దూసుకురావడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన లారీని సత్తుపల్లి నుంచి విజయవాడ కు తరలించే వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కన ద్విచక్రవాహనాలను ఢీకొడుతూ పాఠశాల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులను ఢీకొట్టింది. ఘటనలో విద్యార్థులకు స్వల్పగాయాలు కాగా, రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి. పాఠశాల హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అపర భగీరథుడు వైఎస్సార్..

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించి వైఎస్సార్ అపర భగీరథుడిగా నిలిచిపోయారని పలువురు నాయకులు, అభిమానులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సత్తుపల్లి: కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



వైరాలో..



మధిరలో..



సత్తుపల్లిరూరల్: గంగారంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



వేంసూరు: అడసర్లపాడులో..



కొణిజర్ల: పెద్దగోపతిలో..



వైరారూరల్: గొల్లపూడిలో..



ముదిగొండ: అయ్యగారిపల్లిలో..



బోనకల్‌లో..



ఎర్రుపాలెంలో..



చింతకానిలో..



తల్లాడలో..



పెనుబల్లిలో..



కారేపల్లిలో..



ఏన్కూరులో..

సీఎం సభను విజయవంతం చేయండి

సత్తుపల్లి: అశ్వారావుపేట నియోజకవర్గం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి తెలిపారు. అనంతరం జరిగే సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. పెనుబల్లిలోని ఆర్యవైశ్య కల్యాణమండపం వద్దకు చేరుకున్నాక వాహనాల ర్యాలీ బయలు దేరుతుందని తెలిపారు. కాగా, ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే రాగమయి కలిశారు. ఎన్నికల్లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

ఏన్కూరు: నేడు(బుధవారం) జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వర్ణ నరేందర్ కోరారు.



సత్తుపల్లి: సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే రాగమయి

మంగళవారం స్థానిక ఠాగూర్ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, కృష్ణ ప్రసాదు, ధర్మారావు, భూక్యాలాలు, వెంకటేశ్వర్లు, సక్రునాయక్, లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.



సంక్షిప్తంగా..

వితరణ..

తల్లాడ: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని మల్లారంలో యూత్ నాయకులు మంగళవారం పలు వితరణలు చేశారు. ఈ మేరకు ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లో వాటర్ కూలింగ్ క్యాన్లు, చాపలు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గాదె కృష్ణారావు, నాగేశ్వరరావు, నరసింహారావు, దుగ్గిదేవర వెంకటేశ్వరరావు, పవన్, శివ, శ్రీకాంత్ ఉన్నారు.

క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు సబబే

కల్లూరురూరల్: బీఆర్‌ఎస్ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని దీనిని అతిక్రమించిన ఎవరిపైన చర్యలు తప్పవని, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ రుజువు చేసారని బీఆర్‌ఎస్వీ యువజన నాయకుడు దేవరపల్లి పట్టాభిరామ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ నిర్ణయం తమకు శిరోధార్యమని, సామాన్య కార్యకర్త అయినా, కుటుంబ సభ్యులయినా పార్టీ క్రమశిక్షణ విషయంలో అందరూ సమానమేనని ఈ చర్య ద్వారా తెలిపారన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రానుందని కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించి బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పట్టాభి పిలుపునిచ్చారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

పెనుబల్లి: సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలపై తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందించారు. తిరుపతిరావు, తడికమళ్ల చిరంజీవి, అరుణప్రతాప్, బాబు, విశ్వనాథం, మంగమ్మ, చిట్టి కృష్ణ, రాంబాబు, వెంకయ్య, పాపయమ్మ ఉన్నారు.

పొలంలో నిల్వ నీటి సమస్య పరిష్కారం

బోనకల్: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మండెపూడి బ్రహ్మంకు సంబంధించిన పంట పొలంలో నీరు నిలిచి నష్టపోయానని ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా రైతుల మధ్య వివాదం తలెత్తి రాజకీయరంగు పులుముకోవడంతో అధికారులు మంగళవారం పొలం వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించారు. ఇరిగేషన్ డీఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ అధికారులు, మధిర సీఐ మధు, చింతకాని, బోనకల్ ఎస్సైలు నాగుల్‌మీరా, వెంకన్న ఘటనా స్థలాన్ని పరిశీలించి రైతులతో చర్చలు జరిపారు. ఆ ప్రదేశంలో రోడ్డు నిర్మాణం జరుగుతుండడంతో ఈ సమస్య ఏర్పడిందని పైప్‌లైన్‌తో పక్కనే ఉన్న ఎన్నెస్పీ కాలువలోకి నీటిని పంపిస్తామన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి అప్పగింత

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం సమీపంలో 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం ఐదెకరాల భూమిని కేటాయించగా మంగళవారం భూమి పత్రాలను విద్యుత్ శాఖ కన్‌స్ట్రక్షన్ ఈఈ పి.దాస్, సివిల్ ఈఈ బి.అంజన్‌రెడ్డిలకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సర్వేయర్ రాజశేఖర్‌లు అప్పగించారు. మధిర సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ, ఏఈ జి.అనూష, కన్‌స్ట్రక్షన్, సివిల్ ఏఈలు జి.గురవయ్య, ఈ. రాంబాబు ఎస్.సురేష్ ఎం.ప్రణీత్, నాయకులు యన్నం వెంకటేశ్వరరెడ్డి, ఇనపనురి వసంతరావు, ఓబుల గోపిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఏన్కూరు ఎంఈఓగా వాసవీదేవి

ఏన్కూరు: ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారిగా ఎస్‌వీఎస్‌ఏ వాసవిదేవి నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక మండల వనరుల కేంద్రంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమెను ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమించారు.

రాజ్యాంగ పరమైన చర్యలు తీసుకోవాలి

వైరా: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబూరావులు సుప్రీం కోర్టులో పిటీషన్ వేయడాన్ని తెలంగాణ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన అని వారిపై రాజ్యాంగ పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కమిటీ సభ్యుడు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వైరాలో నిర్వహించిన గిరిజన సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. బార శ్రీనివాస్, సీతారాములు, కృష్ణకాంత్, హరిచంద్, భూక్యా లాలూనాయక్, విజయ ఉన్నారు.

కల్లూరురూరల్: లంబాడీలు, ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావును తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించాలని లంబాడీ పోరాట హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మసోతు దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. హనుమతండాలో మండల శాఖ అధ్యక్షుడు బాణోతు నందునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ, మండలాధ్యక్షుడు రవి, రామారావు, కృష్ణ, పులియ, బద్రిబాయి, సీతాబాయి, బేబీబాయి, చిలికిబాయి పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్‌తో పెసలు కొనుగోలు చేయాలి

వైరా: రాష్ట్ర ప్రభుత్వమే మార్క్‌ఫెడ్‌తో పెసలు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వైరా మార్కెట్ యార్డ్‌లో ఉన్న పెసల నిల్వలను సంఘం నాయకులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. వెంకటేశ్వరరావు, చలపతిరావు, నరసయ్య, శ్రీనివాసరావు, గోపాలరావు, రవి, మురళి, రామకృష్ణ ఉన్నారు.

జర్నలిస్ట్ మృతికి సంతాపం

కల్లూరురూరల్: కల్లూరుకు చెందిన జర్నలిస్ట్, లింగాల గ్రామానికి చెందిన వేము మోహన్‌బాబు(37) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఫోన్‌లో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితరులు మోహన్‌బాబు మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఇంకా మార్కెట్ చైర్మన్ భాగం నీరజదేవి, తహసీల్దార్ పులి సాంబశివుడు, డీటీ బాబ్జీప్రసాద్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులు కూడా నివాళులర్పించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

వైరా: పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ ఎస్‌ఎఫ్‌ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, మౌనిక, శ్రావణి, కల్యాణి, విక్రమ్, త్రినాథ్ ఉన్నారు.

పెసర పంట పరిశీలన

చింతకాని: మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో పెసర పంటను ఏఓ సోములపల్లి మానస మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పెసర, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఏఈఓ కార్తీక్, కంచం కోటేశ్వరరావు, వలమల చెన్నయ్య, రామారావు, తిరుపతి కొండలరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

నానో ఎరువులతో అధిక దిగుబడులు

ఏన్కూరు: నానో ఎరువులు వాడకంతో అధిక దిగుబడులు సాధించవచ్చని వైరా ఏడీఏ టి.కరుణశ్రీ కోరారు. మండల పరిధిలోని ఎరువుల గోడౌన్లను మంగళవారం తనిఖీ చేసారు. ప్రస్తుతం ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయాధికారి నర్సింహారావు పాల్గొన్నారు.

'కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం'



నిరసనలో మాట్లాడుతున్న సండ్ర

తల్లాడ: బంగారం పండించే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని, ప్రాజెక్ట్‌నే నిర్వీర్యం చేయాలని చూడటం సరైంది కాదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై సీబీఐ విచారణను నిరసిస్తూ మండలకేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడి, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్‌లాల్, కేతినేని చలపతి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణార్జున్‌రావు, షేక్ ఈసూబ్, వీరకృష్ణ, వెంకటయ్య, రఘు, వంశీ, శ్రీను, నరసింహారావు ఉన్నారు.

సత్తుపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ వేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యాన పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కృష్ణారావు, మోరంపూడి ప్రభాకర్, మాధురి మధు, ప్రకాశరావు, ఎస్‌కె.ఛాంద్‌పాషా, అనిల్, రమేష్, నర్సింహారావు, శ్రీను, అయూబ్‌పాషా, ఆనందరావు ఉన్నారు.

పెనుబల్లిలో.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు.



మాట్లాడుతున్న కమల్ రాజు

మధిర: కేసీఆర్‌పై కుట్ర అంటే తెలంగాణ పైన కుట్ర అని, అలాంటి కుట్రలను సాగనివ్వమని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, భాస్కర్ రెడ్డి, చావా వేణు, నాగేశ్వరరావు, నరేందర్‌రెడ్డి, అప్పారావు, నాగబాబు, సత్యం బాబు, ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రసాద్, పుల్లయ్య, మంకెన రమేష్, కవిత, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

వేంసూరు: రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయలు చేస్తూ కాళేశ్వరంపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్‌ఐ శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. పార్టీ మండలాధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, పగుట్ల వెంకటేశ్వరావు, గొర్ల ప్రభకర్‌రెడ్డి, గాయం రాంబాబు ఉన్నారు.

ముదిగొండ: మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. జిల్లా నాయకులు పోట్ల ప్రసాద్, సామినేని హరిప్రసాద్, లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, తోట ధర్మ, ఏలూరి రమేష్, అమరయ్య, వీరస్వామి, శ్రీను, రమేష్, పాల్గొన్నారు.

కల్లూరు: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని నిలిపివేయాలని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు కట్టా అజయ్‌కుమార్, లక్కినేని రఘు, మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్, అంజయ్య, పి.రామకృష్ణ, గంగవరపు శ్రీను, రావి సూర్యనారాయణ, ఏనుగుల అంజి, సీహెచ్ కిరణ్, వెంకటేశ్వరరావు ఉన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



భోజనం వడ్డిస్తున్న ఎస్సై రఫీ

ఏన్కూరు: గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాతంగా నిర్వహించుకోవాలని ఎస్సై రఫీ కోరారు. మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు తోట రాధాకృష్ణ, కట్ట నాగేశ్వరరావు, యండ్రాతి మోహన్‌రావు, గుడిపూడి నర్సింహారావు, రామారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చరిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. –సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎర్రుపాలెంలో..



బోనకల్‌లో..